ABN ఆంధ్రజ్యోతి

రని పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు.

# డిజైన్స్‌లో పరిశోధనలపై దృష్టిసారించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీబీఐటీ చైర్మన్ గౌతంరావు

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 23(ఆంధ్రజ్యోతి): డిజైన్ రంగంలో ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని విజ్ఞానభారతి ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. అవుశాపూర్ వీబీఐటీలో సోమవారం 'వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ మోడలింగ్'పై కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. పోటీని తట్టుకునేలా డిజైనింగ్స్‌పై విద్యార్థులు పరిశోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీవీఎస్.శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ పూర్ణలక్ష్మి, విద్యాసాగర్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

24/06/2025 | Vikarabad(Vikarabad District) | Page : 6
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# వీబీఐటీలో డిజైన్ మోడలింగ్‌పై జాతీయ సదస్సు



**సదస్సులో మాట్లాడుతున్న వీబీఐటీ చైర్మన్**

**ఘట్‌కేసర్:** అవుషాపూర్ విజ్ఞాన భారతి ఇంజినీరింగ్ కళాశాల (వీబీఐటీ) లో ' వీఎల్ఎస్ఐ డిజైన్, మోడలింగ్‌లో తాజా ధోరణులు ' అనే అంశంపై సోమవారం జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. డిజైన్ రంగంలో జరుగుతున్న తాజా అభివృద్ధి, పరిశోధన దిశలు, సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వీబీఐటీ చైర్మన్ డాక్టర్ గౌతమ్‌రావు, సెక్రటరీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు విలువైన సాంకేతిక నైపుణ్యానికి ఇలాంటి సదస్సులో విరివిగా పాల్గొనాలని, విద్యా పరిశోధన రంగాల్లో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి ఈ సదస్సులు దోహదపడతాయని తెలిపారు. వీబీఐటీ ప్రిన్సిపాల్ పీవీఎస్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ కో– ఆర్డినేటర్ విద్యాసాగర్, అధ్యాపకులు, పలు విద్యాసంస్థల పరిశోధకులు పాల్గొన్నారు.

24/06/2025 | Hyderabad(Medchal) | Page : 9
Source : https://epaper.sakshi.com/

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన అవసరం

## వీబీఐటీ చైర్మెన్ డాక్టర్ గౌతంరావు

ఘట్ కేసర్, జూన్ 24 : విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన ఎంతో అవసర మని విజ్ఞాన భారతి విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ ఎన్. గౌతంరావు అన్నారు. ఘట్ కేసర్ మున్సిపల్ అవుషాపూర్ లోని విజ్ఞాన భారతి విద్యా సంస్థలో ఆరు రోజుల పాటు నిర్వహించిన మోడలింగ్ లో తాజా ధోరణులు అనే శీర్షికతో జాతీయ స్థాయి ఎఫ్‌ఎపి కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విద్యా సంస్థ చైర్మెన్ డాక్టర్ గౌతంరావు, సెక్రటరీ డాక్టర్ జి. మనోహర్ రెడ్డి హాజయ్యారు. ఈశిక్షణా కార్యక్రమంలో వివిఎస్ఐ డిజైన్ రంగంలో జరు గుతున్న తాజా అభివృద్ధులు, పరిశోధన దిశలు మరియు సాఫ్ట్ వేర్ టూల్స్ ఉపయోగించి ప్రాక్టికల్ శిక్షణను అందించారు. ఈ ఎఫ్ డి పి ద్వారా విద్యార్థులకు, పరిశోధకులకు, అధ్యాపకు లకు సాంకేతిక నైపుణ్యాల పరంగా ఎంతో విలువైన అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. విద్యా పరిశోధన రంగాల్లో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి అలాంటి కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ శ్రీనివాస్, ఎఫ్‌ఎపి కోఆర్డినేటర్ పి. విద్యాసాగర్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యా సంస్థల నుండి అద్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

25/06/2025 | Main Edition
| Page : 8
Source : https://epaper.vijayakranthinews.com/